



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 29 మే 2026 పేజీలు : 04


# జాతీయ రహదారుల టెండర్లలో అధికారులు కుమ్మక్కు అవినీతిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలి

-కేంద్ర మంత్రి కి బిజెపి సీనియర్ నేత విష్ణువర్ధన్ రెడ్డి పిర్యాదు

**శ్రీ సత్యసాయి జిల్లా, మే 28, ప్రభాతవార్త ప్రతినిధి**

శ్రీ సత్యసాయి జిల్లాలో జాతీయ రహదారుల నిర్వహణకు సంబంధించిన టెండర్లలో అధికారులు కుమ్మక్కై అవినీతికి పాల్పడినట్లు బీజేపీ సీనియర్ నేత ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి మంగళవారం ఢిల్లీలో కేంద్రరోడ్డురవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో పాటు, ఆశాఖ కార్యదర్శి వి. ఉమాశంకర్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదుచేసినట్లు తెలియజేశారు. కేంద్ర రోడ్డురవాణాశాఖ జారీచేసిన ఖిషార్ట్‌టర్మ్ మెయింటెనెన్స్‌ఖి టెండర్లలో అధికారులు కుమ్మక్కై పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ టెండర్ ద్వారా ఎన్ హెచ్42, ఎన్ హెచ్340 పరిధిలోని సత్యసాయి జిల్లా ప్రాంతాల్లో పలు రహదారులు, ఆర్‌ఓబీ నిర్వహణ పనులు చేపట్టాల్సి ఉందన్నారు. అయితే టెండర్ ప్రక్రియలో పాల్గొన్న నిర్మాణ సంస్థలు సిండికేట్ గా మారి అధికారుల సహకారంతో టెండర్ విలువను కృత్రిమంగా పెంచేందుకు కల్పిత బిడ్లు దాఖలు చేశాయని విష్ణువర్ధన్ రెడ్డి ఆరోపించారు. రూ. 10.69 కోట్ల టెండర్లలో భారీ అవినీతి, టెండర్ రిగ్గింగ్, రోడ్డు అంచనాల్లో అవకతవకలు జరిగాయన్నారు. కొంతమంది బిడ్డర్లను కావాలనే సాంకేతిక కారణాలతో అనర్హులుగా ప్రకటించి, చివరకు తాము అనుకున్న సంస్థలకే టెండర్ దక్కేలా కుట్ర పన్నారని పేర్కొన్నారు. త్వరలోనే ఈ టెండర్ల బిడ్డింగ్ ఓపెన్ చేయాల్సి ఉందని, ఈవ్యవహారంలో సంబంధిత సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ ఈ) కూడా కుమ్మక్కయ్యారని ఆయన ఆరోపించారు. ప్రజాధనాన్ని రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే విచారణజరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని, ఎంఓఆర్‌టి హెచ్ కార్యదర్శిని కోరడం జరిగిందన్నారు. అధికారులు త్వరత్వరగా ఈ టెండర్ల ప్రక్రియను ముగించి, తమకు అనుకూలమైన కాంట్రాక్టర్లకు పనులు అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారనీ, దీనిపై తక్షణమే విజిలెన్స్ శాఖ ద్వారా సమగ్ర విచారణ జరపాలని పిర్యాదులో పేర్కొన్నారు. సమగ్ర విచారణ పూర్తయ్యేంత వరకు ఈ టెండర్ల ప్రక్రియను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. రహదారి పనుల అంచనాలు, పోటీలో పాల్గొన్న కాంట్రాక్టర్ల అర్హతలు, ఇతర సాంకేతిక అంశాలను కేంద్ర విజిలెన్స్ కమిషన్ పరిశీలించి, నివేదిక ఇచ్చిన తర్వాతే టెండర్లను ఖరారు చేయాలని అధికారులను కోరడం జరిగిందన్నారు.

# వైభవంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

- మహానాడుతో పసుపు శక్తి ప్రదర్శన - కళ్యాణదుర్గంలో టీడీపీ క్యాడర్ ఉత్సాహం రాజకీయంగా చర్చనీయాంశం




కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, వర్చువల్ మహానాడును విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలను అభినందిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం, మే 28, ప్రభాతవార్త:**

తెలుగు ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతిని కళ్యాణదుర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు అత్యంత వైభవంగా నిర్వహించాయి. వర్చువల్ మహానాడు వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమం కేవలం జయంతి వేడుకలకే పరిమితం కాకుండా, నియోజకవర్గంలో టీడీపీ శక్తిసామర్థ్యాలను మరోసారి ప్రదర్శించిన రాజకీయ వేదికగా మారింది. సిరి కన్వెన్షన్ హాల్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. "సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్లు" అనే ఎన్టీఆర్ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, పేదల సంక్షేమాన్ని రాజకీయ ధ్యేయంగా మార్చిన మహానేత ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే కొనియాడారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, పేదలకు కూడు,గూడు,గుడ్డ వంటి సంక్షేమ పథకాల ద్వారా సామాన్య ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. అనంతరం పార్టీ పరిశీలకులు రామకృష్ణ, తెలుగు మహిళలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. పసుపు దుస్తుల్లో పెద్దఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలతో సభ ప్రాంగణం పసుపు మయం అయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారాలోకేష్‌బాబు సహా రాష్ట్రస్థాయినాయకుల ప్రసంగాలనుప్రత్యక్ష ప్రసారంద్వారా వీక్షిస్తూ కార్యకర్తలు ఉత్సాహభరిత నినాదాలతో సభను కదిలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ కళ్యాణదుర్గం తెలుగుదేశంపార్టీకి అచంచలమైన కంచుకోటగా మరోసారి నిరూపితమైందన్నారు. వర్చువల్ మహానాడును విజయవంతంచేయడంలో గ్రామస్థాయినుంచి క్లస్టర్‌స్థాయివరకు పార్టీ క్యాడర్ చూపిన సమన్వయం, క్రమశిక్షణ, నిబద్ధతరాష్ట్ర నాయకత్వాన్ని ఆకట్టుకుందనితెలిపారు. నియోజకవర్గంలోని 11క్లస్టర్‌ప్రాంతాల్లో మహానాడు కార్యక్రమాలను ఉత్సాహంగా నిర్వహించడం ద్వారా పార్టీ బలమైనస్థాయిలో ప్రజల్లో ఉందనే సంకేతం వెలువడిందన్నారు. రాజకీయవిశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, కళ్యాణదుర్గంలో జరిగిన మహానాడు కార్యక్రమం కేవలంపార్టీ ఉత్సవంగా కాకుండా రాబోయే రాజకీయ సమీకరణాలకు సూచికగా నిలిచింది. గ్రామీణస్థాయిలో కార్యకర్తల చైతన్యం, మహిళల భాగస్వామ్యం, యువతహాజరు పెరగడం టీడీపీకి మద్దతు బలపడుతున్న సంకేతంగా భావిస్తు న్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రత్యక్షంగా క్లస్టర్ ప్రాంతాలను సందర్శించి కార్యకర్తలను ప్రోత్సహించడంద్వారా నాయకత్వం క్యాడర్‌మధ్య సమన్వయం బలపడిందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. అభివృద్ధి అంశాలపైనా ఎమ్మెల్యే తన దృష్టిని స్పష్టంచేశారు. బీటీపీ–కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా కృష్ణా జలాలను తీసుకువచ్చి 114 చెరువులకు సాగునీరు అందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమన్నారు. రైతుల కళ్లల్లో ఆనందం చూడాలనే సంకల్పంతో సాగునీటి ప్రాజెక్టుల సాధనకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే గ్రామీణ రహదారులు, తాగునీటి సౌకర్యాలు, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ కళ్యాణదుర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు. మహానాడు విజయవంతానికి కృషి చేసిన సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, రామ్మోహన్ చౌదరి, లక్ష్మీనారాయణ, శ్రీరాములు, రామరాజు, మండల కన్వీనర్లు కంబదూరు శివన్న, కుందుర్పి ధనుంజయ, శెట్టూరు టీఆర్ తిప్పే స్వామి, బ్రహ్మసముద్రం శ్రీరాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి రమేష్, మాజీ మహిళా కౌన్సిలర్లు, తెలుగు మహిళల సేవలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

# త్యాగానికి ప్రతిరూపమే బక్రీద్..!

- ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్థనలు - నమాజ్ గావించిన ముస్లిం సోదరులు - పరస్పర ఆలింగనం ఈద్ ముబారక్




బక్రీద్ ప్రాముఖ్యతను వివరిస్తున్న మత గురువు , ఉపన్యాసం వింటున్న ముస్లిం సోదరులు

**అనంతపురం క్రైమ్ మే 28 ప్రభాతవార్త**

బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. అనంతపురం నగరంలోని ఈద్గా మైదానంలో వేలాది మంది ముస్లిం సోదరులు ఈద్‌ఉల్‌అజా సామూహిక నమాజ్‌ను భక్తిశ్రద్ధలతో భావించారు. దీంతో ముస్లింల భక్తి భావం వెల్లి విరిసింది. నగరంలోని అన్ని మసీదుల పరిధిలోని ముస్లిం సోదరులు స్థానిక యూత్ మైదానానికి ఉదయమే చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నమాజ్ అనంతరం ఒకరినొకరు ఒక గురించుకుని ఈద్‌ముబారక్ తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులను ఉద్దేశించి మత గురువు ఉపన్యాసం ఇచ్చారు. త్యాగానికి ప్రతిరూపంగా ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించే బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. త్యాగం, సేవా గుణం, మత సామరస్యం, పేదలకు దాన ధర్మాలు ఆచరించడం, సన్మార్గంలో నడవడం, ఆధ్యాత్మికం తదితర అంశాలను క్షుణ్ణంగా వివరించారు.



నమాజ్ గావిస్తున్న దృశ్యం

ఇస్లాం మత సారాంశం, నిబద్ధత, సేవాభావం ప్రతిసోదరుడు అలవారుచుకోవాలని సూచించారు. అలాగే బక్రీద్ పండుగ సందర్భంగా ఖుర్బానీ ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందన్నారు. గొర్రెలు, మేకలు, అల్లాహ్ పేరిట ఖుర్బానీఇచ్చి మూడుభాగాలుగా విభజించి అందులో ఒకభాగం పేదలకు, మరోకభాగం బంధు మిత్రులకు పంచిపెట్టాలని దిశానిర్దేశం చేసారు. జంతువధలు జనసంచారంలేనిచోట, నిర్మానుష్య ప్రాంతాల్లో చేసుకోవాలని, వీటి వల్ల ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు వహించాలని వివరించారు.

# భవిష్యత్తులో పుట్టపర్తి పారిశ్రామిక ఐటి హబ్‌గా మారడం ఖాయం

పరిశ్రమలు ఏర్పాటుతో కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి సాధ్యం

పుట్టపర్తిలో అంగరంగ వైభవంగా రెండవ రోజు కొనసాగిన డిజిటల్ మహానాడు

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి




ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే , మాజీ మంత్రి పల్లె తెదేపా శ్రేణులు, మహానాడు సందర్భంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**కొత్తచెరువు మే 28 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేస్తూ పుట్టపర్తి నియోజకవర్గం పారిశ్రామిక, ఐటి హబ్ మారబోతుందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారుకొత్తచెరువు , మండల కేంద్రంలో షాదీ మహల్ , శ్రీనివాస ఫంక్షన్‌హాల్ నందు అంగరంగ వైభవంగా రెండవ రోజు కొనసాగిన డిజిటల్ మహానాడు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గాఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి,ఎన్టీఆర్113వజయంతి సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు కొత్తచెరువులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు టీడీపీ శ్రేణులు ఆధ్వర్యంలో పలువురికి స్వీట్లు ,కేకులు ,బ్రెడ్లు, పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లెసింధూరరెడ్డి మాట్లాడుతూ, పేదల అభ్యున్నతికి మార్గదర్శకులుగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. టిడిపి ఒక ప్రాంతీయ పార్టీ ఏర్పాటుచేస్తే నేడు జాతీయస్థాయిలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం లో సంక్షేమం ,అభివృద్ధి కొనసాగుతూ సుపరిపాలన అమలు చేస్తున్న సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తుందన్నారు నియోజవర్గం లో అనేక భారీపరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని అందుకు పుట్టపర్తిలో లక్ష కోట్లతో యుద్ధ విమానాల తయారీ సంస్థ ఏర్పాటు కావడం ఎంతో గర్వకారణం అన్నారు. అదే విధంగా ఆమడ గూరు లో రూ. 51,400 కోట్లతో సుమారు 33వేల ఎకరాల్లో రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు కానుందని తెలిపారు. దీంతో నియోజవర్గంలో సుమారు 20 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో పుట్టపర్తి నియోజకవర్గం పరిశ్రమల హబ్ గా ఐటి హబ్ గా మారడం ఖాయమని పేర్కొన్నారు. కొత్తచెరువు లో రెండ క్లస్టర్లలో ఏర్పాటుచేసిన డిజిటల్ మహానాడు పండుగకు వందలాది మంది టిడిపి శ్రేణులు టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు. .. తెదేపాశ్రేణులు పసుపు రంగు దుస్తులు ధరించి సభ్యత్వం కార్డులు ధరించి డిజిటల్ మహానాడుకు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్లు వలిపి శ్రీనివాసులు రామకృష్ణ తెదేపా సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు కాంట్రాక్ట్ లక్ష్మీనారాయణ సాగునీటి సంఘం అధ్యక్షులు బి .నవీన్ రిటైర్డ్ టీచర్ నాగేంద్రప్రసాద్ లాయర్ కృష్ణమూర్తి ఎక్స్ సర్పంచులు ఎంపీటీసీలు స్టోర్ డీలర్లు , బూత్ కన్వీనర్లు తలారి కొండప్ప, ఐ టి డి పి అసెంబ్లీ సెక్రటరీ తలారి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత జన్మదిన వేడుకలు



పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత.

**అనంతపురం రూరల్, మే 28 ప్రభాతవార్త:**

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత జన్మదిన వేడుకలు అనంతపురం రూరల్ మండలం లోని అన్ని ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే సునీత జన్మదినం సందర్భంగా తన స్వగ్రామం వెంకటాపురంలో ఉదయం తమ ఇంటి దైవం ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తన భర్త పరిటాల రవీంద్ర ఘాట్ వద్ద నివాళులర్పించారు. వివిధప్రాంతాలనుంచి వచ్చిననాయకులు ఎమ్మెల్యేసునీతకు జన్మదిన శుభాకాంక్షలుతెలిపారు. అనంతరం రామగిరి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కీర్తిశేషులు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి మరియు కీర్తిశేషులు పరిటాల రవీంద్ర విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కేక్ లు కట్ చేయడం జరిగింది. అనంతరం ఆమె మహానాడు కార్యక్రమాల్లో పాల్గొనగా నాయకులు ప్రతి చోట ఆమె జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఇటు ధర్మవరం నియోజకవర్గంలో కూడా టీడీపీ నాయకులు, ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో సునీత జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఇటు అనంతపురం నగరంలో కూడా పలు చోట్ల నాయకులు ఎమ్మెల్యే సునీత జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. భర్త హత్య తరువాత ఎంతో మంది నమ్ముకున్న వారి కోసం ఆమె రాజకీయాల్లోకి వచ్చి అండగా నిలబడ్డారని టీడీపీ నాయకులు, పరిటాల అభిమానులు అన్నారు. ఆ రోజు ఆమె చూపిన తెగువ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఓటమి అనేది ఎరుగకుండా 4సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నాయకురాలు సునీత అన్నారు. ఆమె తెగువ, ప్రేమ మరెవరికీ ఉండవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధరల ఖరారు సరే..రిజిస్ట్రేషన్లు, పంపిణీ ఎప్పటి నుంచి..?!

- సకాలంలో విత్తనం పంపిణీ చేస్తే ఉపయోగంగా ఉంటుందంటున్న రైతులు - వర్షాలు పడితే జూన్ 2వ వారం నుండి విత్తడానికి సిద్ధమవుతున్న రైతులు - వివిధ రకాల విత్తన ధరలు, రాయితీలు ఖరారు చేసిన రాష్ట్ర ప్రభుత్వం - కే6, టీసీజీఎస్ క్వింటాల్ పూర్తీ ధర రూ.10,200, రాయితీతో రూ.6,120 - కలెక్టర్ ఆమోదముద్ర కోసం వ్యవసాయశాఖ అలాట్‌మెంట్ ప్రతిపాదనలు

**ఉరవకొండ, మే 28 ప్రభాతవార్త**

ఖరీఫ్ పంట కాలంలో రాయితీతో అందించే వేరుశెనగ విత్తన ధరలు, రాయితీను ఖరారు చేసిన రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ, విత్తన పంపిణీ తేదీలు నేటికీ ప్రకటించకపోవడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విత్తన ధరలు, రాయితీలు ఖరారై పక్షం రోజులు దాటి పోతుండగా రిజిస్ట్రేషన్లు, విత్తన పంపిణీ తేదీలు ఎందుకు ప్రకటించడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. ఋతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించి వర్షాలు కురిస్తే జూన్ 2వ వారం నుంచి విత్తన పనులు ప్రారంభిస్తామని చెబుతున్నారు. పంట పెట్టుకోవడానికి ఆలస్యం లేకుండా విత్తనాలను సకాలంలో పంపిణీ చేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందంటున్నారు. వివరాల్లోకి వెళితే...



సాధారంగా సకాలంలో వర్షాలు కురిస్తే ఖరీఫ్ పంట కాలంలో జూన్ రెండో వారం నుంచి విత్తు ప్రారంభం కావడం జరుగుతూ వస్తోంది. వర్షాల రాకను బట్టి రైతులు ప్రధాన పంటగా వేరుశెనగను జూలై చివరి వారం వరకు కూడా సాగు చేయడం చూస్తున్నాం. ప్రభుత్వం విత్తు పనులు ప్రారంభం కాకముందే రైతులకు విత్తనం పంపిణీ చేస్తే ఉపయోగకరంగా ఉంటుంది. ప్రభుత్వం విత్తన పంపిణీ ఆలస్యం చేస్తే రైతులు బహిరంగ మార్కెట్ నుండి విత్తనం కొని పంట పెట్టుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతాయి. ప్రభుత్వం గత ఏడాది ఖరీఫ్‌లో జిల్లాలో 31 మండలాల్లో 48,117 క్వింటాళ్ల విత్తనం పంపిణీ చేసింది. వ్యవసాయశాఖ ప్రతిపాదనల మేరకు ఈ ఏడాది 70వేల క్వింటాళ్లకుపైగా విత్తనం అవసరమని సమాచారం. గత ఏడాది ప్రభుత్వం కె–6, టీసీజీఎస్–1694 విత్తనాలను క్వింటాల్ పూర్తీ ధర 9,300 రూపాయలుగా నిర్ణయించి 40శాతం రాయితీ 3,720 రూపాయలు పోనూ రైతులు 5,580 రూపాయలు చెల్లించేలా, కదిరి లేపాక్షి–1812 రకం విత్తనాన్ని క్వింటాల్ పూర్తీ ధర 8,200 రూపాయలుగా నిర్ణయించి రాయితీ 3,280 రూపాయలు పోనూ రైతులు 4,920 రూపాయలు చెల్లించేలా నిర్ణయించింది. అయితే ఈ ఏడాది కె–6, టీసీజీఎస్–1694 రకం విత్తనాలను క్వింటాల్ పూర్తీ ధర 10,200 నిర్ణయించి 40శాతం రాయితీ 4,080 రూపాయలు పోను రైతు 6,120 రూపాయలు చెల్లించేలా, కదిరి, లేపాక్షి–1812 విత్తనాలను క్వింటాల్ పూర్తీ ధర 9,500 రూపాయలుగా నిర్ణయించి 40శాతం రాయితీ 3,800 రూపాయలు పోను రైతులు 5,700 రూపాయలుగా నిర్ణయించింది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో క్వింటాల్ మేలు రకం విత్తనం 7,200 రూపాయలు నుంచి 7,500 రూపాయలకు లభ్యమవుతుండగా క్వింటాల్‌పై ప్రభుత్వం అందిస్తున్న రాయితీ 1,500 రూపాయలకు మించడం లేదు. ప్రభుత్వం గత ఏడాది తరహాలో 40శాతం రాయితీనే కొనసాగిస్తుండగా విత్తన ధరలు పెంచడం చేత రైతులకు పెద్దగా ప్రయోజనం ఏమీ లేదని రాయితీను మరింత పెంచాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. జూన్ మొదటి వారంలోనే విత్తనాలు పంపిణీ చేస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని జూన్ చివరల్లో పంపిణీ చేయడంవల్ల విత్తనం రైతులకు కాకుండా వ్యాపారుల పాలవుతుందంటున్నారు.

**ఉరవకొండ సబ్ డివిజన్‌లో 11,700 క్వింటాళ్ల విత్తనానికి ప్రతిపాదనలు:**

ఉరవకొండ సబ్ డివిజన్‌లోని నాలుగు మండలాల్లో రైతులకు 11,700 క్వింటాళ్ల విత్తనం అవసరంకాగా ఇందులో కే–6 రకం 9,500 క్వింటాళ్లు, టీసీజీఎస్–1694 రకంను 2,200 క్వింటాళ్లు అవసరమని వ్యవసాయశాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. డివిజన్‌లో 33,067.09 ఎకరాల్లో ఈ ఏడాది పంట వేరుశెనగ పంట సాగవుతుందని అంచనా వేశారు. ఉరవకొండ మండలానికి 2,400 క్వింటాళ్లు, గుంతకల్లు మండలానికి 4,000 క్వింటాళ్లు, వజ్రకరూరు మండలానికి 2,300 క్వింటాళ్లు, విడపనకల్లు మండలానికి 3,000 క్వింటాళ్ల విత్తనం అవసరమని ప్రతిపాదించామని ఏడీఏ ఎస్.సత్యనారాయణ తెలిపారు.

# కందుకూరులో దానిమ్మ రైతుల కన్నీళ్లు

- రెండు కోట్ల పంట నష్టం - మండే ఎండలో అకాల వర్షాలే కారణమా? నిలువునా చీలిపోయిన దానిమ్మ




దెబ్బతిన్న దానిమ్మను పారబోస్తున్న దృశ్యాలు

**అనంతపురం, మే 28, (ప్రభాతవార్త బ్యూరో)**

అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామంలో దానిమ్మ పంట నష్టపోయిన రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారు. దాదాపు రెండు కోట్ల వరకు నష్టం జరిగి ఉంటుందని చెబుతున్నారు. కందుకూరు గ్రామంలో దాదాపు 20 మంది రైతులు దానిమ్మ పంటను సాగు చేసి లాభాలను ఆర్జిస్తున్నారు. ఒకవైపు ఎక్కువ పెట్టుబడి పెడుతూ మరోవైపు పంట దిగుబడి భారీగా సాధిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల కాలంలో ఎలినినో ప్రభావం వల్ల ఎండలు మండుతూ వచ్చాయి. ఈ ఎండల్లో పంటలను కాపాడుకునేందుకు రైతులు బాగా ఇబ్బంది పడ్డారు. ఎండలు బాగా ఎక్కువగా వచ్చిన సమయంలో ఇటీవల అకాల వర్షాలు కురవడం వల్లనే దానిమ్మ పంటకు భారీ నష్టం వచ్చినట్లు తెలుస్తోంది. కందుకూరు గ్రామంలో కొందరి రైతులకు సంబంధించి పంట దిగుబడి ప్రస్తుతం లేనందున సంబంధిత రైతులకు ఎక్కువ నష్టం వాటిల్ల లేదు అని తెలుస్తోంది. అయితే కందుకూరు గ్రామానికి చెందిన రవి శేఖర్ రెడ్డి నాలుగు ఎకరాల్లో, కృష్ణారెడ్డి రెండు ఎకరాల్లో, గంగిరెడ్డి ఎనిమిది ఎకరాల్లో, మరో రైతు శ్రీనివాసరెడ్డి ఐదు ఎకరాల్లో వేసిన దానిమ్మ మిగతా 4 లో...



యన్‌టీఆర్ జయంతి సందర్భంగా మహానాడులో నివాళులు అర్పిస్తున్న పయ్యావుల కేశవ్, సవిత, కాలువ శ్రీనివాసులు, Bv. వెంకట రాముడు, తిప్పేస్వామి

## పినరయి విజయన్ నివాసాలపై ఈడీ దాడులను ఖండించిన సీపీఎం

కళ్యాణదుర్గం,మే 28, ప్రభాత వార్త

కేరళ మాజీ ముఖ్యమంత్రి, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు పినరయి విజయన్ నివాసాలపై ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ దాడులు నిర్వహించడాన్ని సీపీఎం నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పార్టీ నాయకులు గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపులో భాగంగానే ఈడీని ఉపయోగిస్తోందని ఆరోపించారు. బీజేపీ చేతిలో ఈడీ రాజకీయ సాధనంగా మారిందని, సీపీఎం పార్టీని అప్రతిష్టపాలు చేయాలనే దురుద్దేశంతోనే ఈ దాడులు చేపట్టారని విమర్శించారు. ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన వెంటనే కన్నూరు, తిరువనంతపురంలోని పినరయి విజయన్ ఇళ్లపై ఈడీ దాడులు నిర్వహించడం కక్షపూరిత చర్య అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఎన్ఐఏ వంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపించారు. రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్షాల గొంతును నొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అయితే ప్రజల పక్షాన పోరాడటంలో సీపీఎం ఎప్పటికీ వెనకడుగు వేయదని అచ్యుత్ ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ ఘటనను అభ్యుదయవాదులు, పౌరహక్కుల సంఘాలు, ప్రజాతంత్ర శక్తులు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతమైతే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని సీపీఎం నాయకులు హెచ్చరించారు.

## క్రీడలతో యువతలో స్ఫూర్తి.. కాలవ భరత్

డి.హిరెహాళ్ మే 28 ప్రభాతవార్త


ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాలవ భరత్

యువతలో స్ఫూర్తి నింపేందుకు క్రీడలు ఎంతో ప్రాముఖ్యతను కల్పిస్తాయని కాలవ ఫౌండేషన్ చైర్మన్ కాలవ భరత్ పిలుపునిచ్చారు. గురువారం డి.హిరెహాళ్ మండలం సోమలాపురం గ్రామంలో రాయదుర్గం మార్కెట్ చైర్మన్ ఉండాల హనుమంత రెడ్డి, ఎంపీటీసీ మొండి మల్లికార్జున, తెదేపా శ్రేణులతో కలిసి కేసీఎల్ క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు.


టాస్ ఎగర వేస్తున్న కాలవ భరత్

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకుని నిర్వహించే ఎన్టీఆర్ ట్రోఫీ కేసీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఈ ఏడాది కూడా ఘనంగా ప్రారంభించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కాలవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టాస్ ఎగరవేసి రెండు బృందాల క్రికెట్ టీం క్యాప్టెన్లు సభ్యులను పరిచయం క్రికెట్ ఆటలో ప్రారంభించారు. యువత క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. స్వర్గయ ఎన్టీఆర్ పేరు మీద నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెదేపా మాజీ మండల కన్వీనర్ అంగడి రాజశేఖర్, తెదేపా నాయకులు భీమలింగ, శంకర్, మల్లికార్జున గౌడ్, డి. హిరెహాళ్, సోమలాపురం క్రికెట్ బృందాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ కోతలపై రైతుల కన్నెర్ర

### కంబదూరులో విద్యుత్ కార్యాలయం ఎదుట రైతుల ఆందోళన


ప్రధాన రహదారి పై నిరసన చేపడుతున్న రైతులు

కంబదూరు మే 28 ప్రభాత వార్త


రైతులతో మాట్లాడుతున్న ఎస్సై లోకేష్

మండలంలో విద్యుత్ కోతల సమస్య తీవ్రరూపం దాల్చడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం కంబదూరు విద్యుత్ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై రైతులు నిరసన చేపట్టడంతో వాహనాల రాకపోకలు కొంతసేపు స్తంభించాయి. లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేస్తున్నప్పటికీ, సమయానికి విద్యుత్ సరఫరా లేక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వ్యవసాయ బోర్లకు సరిపడా కరెంట్ ఇవ్వకపోవడంతో పంటలు దెబ్బతింటున్నాయని వాపోయారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్‌సరఫరా కల్పించాలని, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు అధికారులను కోరారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై లోకేష్ విద్యుత్ కార్యాలయం వద్దకు చేరుకుని నిరసన తెలుపుతున్న రైతులతో మాట్లాడారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

## రెండో రోజు డిజిటల్ మహానాడు

### మన టీడీపీ మహానాడు వేదికగా సంతేకొండాపురంలో గర్జించిన కూటమి శ్రేణులు ఎన్టీఆర్ జయంతి పూలమాలలు వేసి నివాళులర్పించిన పాలబండ్ల శ్రీరాములు

బ్రహ్మసముద్రం మే 28 ప్రభాతవార్త


ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

తెలుగుజాతి పౌరుషాన్ని ప్రపంచానికి చాటిన యుగపురుషుడు నందమూరి తారక రామారావు జయంతి వేళ బ్రహ్మసముద్రం మండలం సంతే కొండాపురం క్లస్టర్ 1 పరిధిలో నిర్వహిస్తున్న టీడీపీ డిజిటల్ మహానాడు రెండో రోజు వేడుకలు అంబరాన్నంటాయి. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు టీడీపీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు మండల ముఖ్య నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చిన మహిళా శ్రేణులతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, ఆయన చిత్రపటానికి పాలబండ్ల శ్రీరాములు, మహిళలు, మండల ముఖ్య నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. ఆస్తి హక్కులో మహిళలకు సమాన వాటా కల్పించి, పొదుపు సంఘాల ద్వారా మహిళా సాధికారతకు పునాది వేసిన మహనుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. నేడు సీఎం చంద్రబాబు మార్గదర్శకత్వంలో, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమానికి, అన్నదాతల అభ్యున్నతికి కట్టుబడి ఉందన్నారు. డిజిటల్ స్క్రీన్ల ద్వారా పార్టీ అధిష్ఠానం అందించిన సంక్షేమ సందేశాన్ని వీక్షిస్తూ కార్యకర్తల్లో సరికొత్త పొలిటికల్ జోష్ నెలకొంది. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## తెలుగుజాతి గర్వించ దగిన నేత ఎన్టీఆర్

### ఘనంగా మహానాడు

హిందూపురం మే 28 ప్రభాతవార్త


ఎన్టీఆర్ కు నివాళి అర్పిస్తున్న దృశ్యం

తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు. ఎన్టీఆర్ 103 వ జయంతి సందర్భంగా హిందూపురంలో వేడుకలు


కేక్ కట్ చేస్తున్న డాక్టర్ సురేంద్ర

ఘనంగా జరిగాయి. ప్రధాన కూడళ్లలోని ఎన్టీఆర్ విగ్రహాలకు ప్రత్యేక పూలతో అలంకరణ చేశారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, శ్రీనివాస్ రావు, బాలాజీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హిందూపురం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసి హిందూపురం అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని గుర్తు చేసుకున్నారు. కాగా బుధవారం ప్రారంభమైన మహానాడు సదస్సులు ఎన్టీఆర్ జయంతితో ముగిశాయి. నియోజకవర్గంలో టిడిపి 11 క్లస్టర్ల ల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలను నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అన్ని స్థానాల్లో విజయంక మోగిస్తామని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ మాజీ ఛైర్మన్లు అనిల్ కుమార్, రమేష్, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, సీనియర్ నాయకులు మంగేష్, ఎస్ ఎస్ అమర్నాథ్, పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు అంజనప్ప, ఆనంద్, దుర్గా నవీన్, దుర్గా నాని, మాజీ కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్ కుమార్, పవన్ కుమార్, యుగంధర్, తలుపుల భార్గవ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి

### రెండో రోజు డిజిటల్ మహానాడు విజయవంతం

రాయదుర్గం మే 28 ప్రభాతవార్త

గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి ఉత్సవాలను తెలుగుదేశం శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు దీంతోపాటు ఆయా నియోజకవర్గాల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఎన్టీఆర్ అమర్ హై అంటూ జోహార్లు చేశారు అనంతరం వారు మాట్లాడుతూ పేదల్లో పేదల గుండెల్లో పుట్టిన తెలుగుదేశం పార్టీ అని పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనుడని తెలుగు జాతి ఉన్నతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడని అన్నారు రెండో రోజు డిజిటల్ మహానాడు విజయవంతం రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా ఐదు మండలంలో నిర్వహించిన డిజిటల్ మహానాడు విజయవంతంగా ముగిసింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని మహానాడు కార్యక్రమాలను వీక్షించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడు కాల్వ భరత్ క్లస్టర్లు ఏర్పాటు చేసిన డిజిటల్ మహానాడు కార్యక్రమాలను పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ ఎన్ టి రామారావు కలలు కన్నా సుపరిపాలన పేదరా రాజ్యం సాధన కోసం మనమందరం కష్టపడాలని ఆయన అడుగుజాడల నడవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు

## విద్యార్థి భవిష్యత్తుకు అండగా నిలిచిన ఆరా ఇగ్నైట్స్ సేవా ట్రస్ట్

కళ్యాణదుర్గం టౌన్,మే28, ప్రభాతవార్త


విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం మండలం దురద కుంట గ్రామానికి చెందిన కురుబ మణికంఠ ఇంటర్మీడియట్‌లో 910 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచాడు. ఇటీవల జరిగిన ప్రమాదంలో తండ్రిని కోల్పోవడంతో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. అయినప్పటికీ చదువును కొనసాగించాలని సంకల్పించిన మణికంఠ, తిరుపతిలో సీపీ ఫౌండేషన్ మరియు తదుపరి చదువుల కోసం ఆరా ఇగ్నైట్స్ సేవా ట్రస్ట్‌ను ఆశ్రయించాడు. కుటుంబ పెద్ద దూరమైనా విద్యార్థి చదువు దూరం కాకూడదుఅనే తల్లి ఆకాంక్షను గౌరవిస్తూ, విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆరా ఇగ్నైట్స్ సేవా ట్రస్ట్ తరఫున గురువారం రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేశారు. ఈ సహాయం మణికంఠ ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా బలమైన అడుగుగా నిలవాలని ట్రస్ట్ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు లోకేష్, ఉపాధ్యక్షుడు డాక్టర్ రాజేష్, ఖజాంచి రాఘవేంద్ర గుప్త, నిర్వహణ కార్యదర్శి శ్రీకాంత్, అదనపు కార్యదర్శి సాయిరాం, మల్లికార్జున, రమేష్, రాజేష్, ఉమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌కు కలిసిన మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి

### మహానాడు కార్యక్రమానికి 2 లక్షలు రూపాయలు విరాళం అందించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల.

మడకశిర టౌన్ మే 28 ప్రభాతవార్త

తెలుగు తమ్ముళ్ళ పండుగ మహానాడుకు తనవంతు సాయంగ రెండు లక్షల రూపాయల నగదును మహానాడు కార్యక్రమానికి విరాళాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు. పార్టీకి అధ్యక్షుడు శ్రీనివాస్ కు అందజేశారు. నెల్లూరు మహానాడులో పాల్గొన్న విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు స్వాగతం పలికి ఘనంగ సన్మానించారు. పర్చువల్ గా జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ 13వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## వైభవంగా ఎన్టీఆర్ జయంతి వేడుకులు


కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఎంపి అంబికాలక్ష్మీనారాయణ

బెలుగుప్ప మే 28 ప్రభాత వార్త

తెలుగు ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతినీ తగ్గుపర్తి విరపపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు అత్యంత వైభవంగా నిర్వహించిన. ఈ కార్యక్రమంలో కేవలం జయంతి వేడుకలు కే పరిమితం కాకుండా గ్రామంలో టీడీపీ శక్తి సామర్థ్య


మినీ మహానాడు హాజరైన నాయకులు, కార్యకర్తలు

లను మరో సారి ప్రదర్శించి న రాజకీయ వేదక గా. మారింది గురువారం జరిగిన కార్యక్రమంలో ఎంపీ అంబికలక్ష్మీనారాయణ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు. వేసి ఘనంగా నివాళులు అర్పించారు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ల అనే ఎన్టీఆర్ సిద్ధాంతిన్న ప్రజల్లోకి తీసుకెళ్లి పేదల సంక్షేమన్నీ రాజకీయ ధ్యేయంగా మార్చిన మహానేత ఎన్టీఆర్ అని ఎంపీ అంబికలక్ష్మీనారాయణ కొనియాడారు రెండు రూపాయలకే కిలో బియ్యం పేదలకు కూడు గూడు గుడ్డ వంటి సంక్షేమ పథకాల ద్వారా సామాన్య ప్రజలకు గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని పేర్కొన్నారు పార్టీ నాయకులు మల్లికార్జున నరగన్న పెద్ద తిప్పయ్య సునిల్ రాధాకృష్ణ రామ్మోహన్ తెలుగు మహిళలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసీ పార్టీ జెండాను ఆవిష్కరించరు పసుపు దుస్తులో పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు కార్యకర్తలతో సభ ప్రాంగణ పసుపుమయం. అయింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతీయ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారలోకేస్ బాబు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సహా రాష్ట్ర స్థాయి నాయకులు ప్రసంగాలను ప్రత్యక్షప్రసారం ద్వారా వీక్షిస్తూ కార్యకర్తలు ఉత్సాహభారత నినాదాలుతో సభను కదలిచాయి ఈ సందర్భంగా ఎంపీ అంబికలక్ష్మీనారాయణ మాట్లాడుతూ మినీ మహానాడును ఉరవకొండ లో తెలుగుదేశం పార్టీ అచంచలమైన కంచి కోటగా మరోసారి నిరూపిత మైదన్నారు. మినీ మహానాడును విజయవంతం చేయడం లో గ్రామ స్థాయి నుంచి క్లస్టర్ స్థాయి వరకూ పార్టీ క్యాడర్ చూపిన సమన్వయంతో క్రమ శిక్షణ నిబద్ధత రాష్ట్ర నాయకత్వాన్ని ఆకట్టుకుఅందని తెలిపారు గ్రామ నా స్థాయి లో పెరగడం టిడిపి కి కార్యకర్తలు చైతన్యం మహిళ ల భాగస్వామ్మ యువత హాజరు పెరగడం టిడిపి కి మద్దతు బలపడుతున్నా. సంకేతంగా భావిస్తున్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశ సుభిక్షత కోసం ఈద్గాలో బక్రీద్ ప్రార్థనలు

### ఈద్గా మైదానాలలో ముస్లిం మైనార్టీల ప్రత్యేక ప్రార్థనలు


ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు

గోరంట్ల మే 28 ప్రభాత వార్త

గోరంట్ల మండలం వ్యాప్తంగా ముస్లిం, మైనార్టీ సోదరులు త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ (ఈద్‌ఉల్‌అజ్హా) పండుగను గురువారం అత్యంత భక్తిశ్రద్ధల తో ఘనంగా జరుపుకున్నారు, ఉదయం నుంచే ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి, సుగంధ ద్రవ్యాలు అద్దుకుని పట్టణంలోని ఈద్గా మైదానానికి భారీగా చేరుకొని ఈద్గాల వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలలో ముస్లింలు అల్లాహ్‌ను స్మరిస్తూ నమాజ్ చేశారు. ఈ సందర్భంగా మత గురువులు (ఇమామ్) బక్రీద్ పండుగ విశిష్టతను, హజరత్ ఇబ్రహీం త్యాగాన్ని కొనియాడుతూ ప్రవచనాలు వినిపించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ శాంతి, సౌభ్రాతృత్వాలతో మెలగాలని, పేదలకు సహాయం చేయడమే పండుగ యొక్క ముఖ్య ఉద్దేశమని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి వెల్లివిరియాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో దేశం సుభిక్షంగా ఉండాలని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు ప్రత్యేక (దువా) ప్రార్థనలు చేశారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపు కున్నారు, కులమతాలకు అతీతంగా స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, హిందూ బంధువులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేయడం ఇక్కడి మతసామరస్యానికి అద్దం పట్టింది. ప్రత్యేక ప్రార్థనల తర్వాత ఇంటికి చేరుకున్న ముస్లింలు సాంప్రదాయ బద్ధంగా అల్లాహ్ పేరిట కుర్బానీ ఇచ్చారు. ఆ మాంసాన్ని మూడు భాగాలుగా విభజించి ఒక భాగాన్ని పేదలకు, మరో భాగాన్ని బంధుమిత్రులకు పంపిణీ చేసి, మిగిలిన భాగాన్ని తమ కుటుంబం కోసం ఉంచుకుంటూ త్యాగ నిరతిని చాటుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ బోయ శేఖర్ ఆధ్వర్యం లో పోలీసు సిబ్బంది భద్రతా చర్యలు చేపట్టారు. అలాగే పాల సముద్రం, వానవోలు, బూదిలి, గౌనివారిపల్లి, పులేరు తదితర గ్రామాలలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ జరుపుకున్న ముస్లిం సోదరులు


ప్రార్థన కోసం ఈద్గాకు తరుగుతున్న ముస్లిం సోదరులు

డి. హిరేహాళ్ మే 28 ప్రభాతవార్త

ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలను సామరస్యంగా ఘనంగా జరుపుకున్నారు. గురువారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని జాతీయ రహదారి 150 ఏ పక్కన ఉన్న ఈద్గాకు ముస్లిం సోదరులు ఊరేగింపుగా తరలి వెళ్లి నమాజ్ అత్యంత భక్తి, శ్రద్ధలతో ఉత్సాహభరి వాతావరణంలో జరుపుకున్నారు. వేకువజామ నుంచే ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో నమాజ్ కోసం ఈద్గాకు తరలివచ్చి ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించారు. మండల పరిధిలోని డి.హిరేహాళ్, ఓబులాపురం, పులకుర్తి, సోమలాపురం, బాదనహాళ్, మలపనగుడి, మదేనహళ్లి తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు తమకు అనువైన స్థలాల్లో బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ఈద్ నమాజ్ చదివించి అనంతరం బక్రీద్ పండుగ యొక్క ఉద్దేశం, ప్రాముఖ్యతను ప్రవక్తలు వివరించారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు మతసామరస్యాలక తతీతంగా శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదర భావాన్ని చాటుకున్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద నమాజ్ సమయంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండు ఎస్.ఐ గురుప్రసాద్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధికి కొనసాగుతున్న నిధుల వెల్లువ..!

### -ఆగిపోయిన 57 అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.5.39 కోట్లు మంజూరు -రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక కృషితో జీవో విడుదల

ఉరవకొండ, మే 28 ప్రభాతవార్త


రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధికి నిధుల వెల్లువ కొనసాగుతోంది. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక కృషితో ఇప్పటికే నిలిచిపోయిన 40 గ్రామ, వార్డు సచివాలయాల నిర్మాణాల పూర్తికు 9.61 కోట్ల రూపాయలు, అసంపూర్తి రైతు సేవా కేంద్రాల నిర్మాణం పూర్తికు 6.33 కోట్ల రూపాయలు విడుదలకాగా తాజాగా ఆగిపోయిన 57 అంగన్‌వాడీ కేంద్రాల భవనాల నిర్మాణానికి 5.39 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఆర్టీ నంబర్ 87ను విడుదల చేసింది. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి ఎ.సూర్యకుమారి ఉత్తర్వులు వెలువరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ తాను ఎక్కడ ఉన్నా ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధికి మొదటి కూలీగా పనిచేస్తానన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎప్పుడూ కట్టుబడి ఉంటానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని 5 మండలాల పరిధిలో అసంపూర్తిగా నిలిచిపోయిన సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాల పూర్తికు అన్ని చర్యలు తీసుకొని నిధులు విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## విద్య విజ్ఞానం, వివేకం అందించి సమాజంలో విలువను పెంచుతుంది..!

### -పద్మశాలి ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో సీఐ బి.మహానంది -అట్టహాసంగా పద్మశాలి సేవా, ఉద్యోగుల సంక్షేమ సంఘాల ప్రమాణ స్వీకారం

ఉరవకొండ, మే 28 ప్రభాతవార్త


విద్యార్థులకు పద్మాశాలి ప్రతిభా పురస్కారాలు అందిస్తున్న సీఐ బి.మహానంది

విద్య విజ్ఞానంతోపాటు వివేకాన్ని అందించి సమాజంలో విలువను, గౌరవ మర్యాదలను పెంచుతుందని ఉరవకొండ అప్‌గ్రేడ్ పోలీస్


పద్మశాలి సేవా సంఘం, పద్మ శాలీయ ఉద్యోగుల సేవా సంఘాల బాధ్యులు

స్టేషన్ సీఐ బి.మహానంది, ఆయుర్ సంస్థ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 10వ వార్డు పాత స్టేట్ బ్యాంకు భవనం సమీపంలోగల భక్తమార్కెండేయస్వామి ఆలయం ఆవరణంలో గురువారం విద్యార్థులకు పద్మశాలి ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం, పద్మశాలి సేవా సంఘం, పద్మశాలీయ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన బాధ్యుల పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరుగగా వారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన పోకూరి సాయి దీక్షిత (587), నెరమెట్లకు చెందిన రంగ విష్ణుప్రియ (580), ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన దేవిరెడ్డి జయశ్రీ (884), కె.రవితేజ (సీఈసీలో 76శాతం మార్కులు) సాధించిన వారికి పురస్కారాలు అందించారు. వీరితోపాటు ఉరవకొండ ప్రభుత్వ పశు వైద్యశాలలో ఉద్యోగం సాధించిన డాక్టర్ పెనుగొండ్ల జ్ఞాన వీరేష్, మైసూరు ఇన్ఫోసిస్‌లో ఏరోనాటికల్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సాధించిన కిషోర్, పంచాయతీ పరిపాలన అధికారిగా ఉద్యోగోన్నతి పొందిన రంగ తేజస్‌కుమార్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తిరువీదుల వంశీకృష్ణ, బెంగూళరులోని ఎస్–వీవైఎస్‌ఏ యూనివర్సిటీలో వైద్య విద్య పూర్తీ చేసిన డాక్టర్ తాటికొండ సృజన, అమెరికాలో ఎంఎస్ పూర్తీ చేసిన నాగమల్లి అమృత, ముంబాయిలోని ఐఐటీలో సీటు సాధించిన ఉదయ్‌కిరణ్‌లకు పద్మ రత్నాలు అవార్డులను ప్రధానంచేసి ఘనంగా సన్మానించారు.

**బాధ్యతలు చేపట్టిన పద్మశాలి సేవా, ఉద్యోగ సంఘాల బాధ్యులు :** పద్మశాలి సేవా సంఘం, పద్మశాలీయ ఉద్యోగుల సంక్షేమ సంఘాల నూతన కార్యవర్గాలు బాధ్యతలు చేపట్టాయి. పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులుగా దేవిరెడ్డి రామాంజినేయులు, కార్యదర్శిగా సోమా శేఖర్, ఆర్థిక కార్యదర్శిగా బోడా మల్లేష్ బాధ్యతలు చేపట్టారు. అదేవిధంగా పద్మశాలీయ ఉద్యోగుల సంక్షేమ సంఘం (పీఈడబ్ల్యూఎఫ్) కమిటీ అధ్యక్షులుగా తాటికొండ వెంకట్, కార్యదర్శిగా మధుబాబు, ఆర్థిక కార్యదర్శిగా పులిపాటి సత్యనారాయణ ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. వారిని సంఘాల తరుపున ఘనంగా సన్మానించారు.

## అడుగంటుతున్న భూగర్భ జలాలు

### - ఎండుతున్న వక్క చెట్లు - ఆందోళనలో అన్నదాతలు

గుడిబండ మే 28 ప్రభాతవార్త


ఎండిపోయిన వక్క చెట్లు

ఆరుగాలం శ్రమించి, లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ కాపాడుకున్న వక్క చెట్లు రైతుల కళ్ల ముందే ఎండి పోతుండటంతో అన్నదాతలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పంట చేతికి వచ్చే కీలక సమయంలో భూగర్భ జలాలు అడుగంటిపోవడం, బోర్లలో నీరు రాకపోవడం వల్ల వక్క చెట్లు పూర్తిగా ఎండిపోతున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో భూగర్భ జలమట్టం రోజురోజుకుపడిపోతుండటంతో రైతులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వక్కసాగుకోసం రైతులుఐదేళ్లపాటు నిరంతరంనీరు అందిస్తూ, ఎరువులు, మందులు వేస్తూ ఎంతో ఖర్చు పెట్టారు. ప్రస్తుతం దిగుబడి వచ్చే దశలో బోర్లలలో నీరు అడుగంటి చెట్లు వాడిపోతుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రైతులు అప్పులు చేసి వక్క చెట్లు సాగుచేసారు. పంటనష్టం కారణంగా ఆర్థికంగా కుదేలవుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు పరిహారం అందించడంతోపాటు ప్రత్యామ్నాయ సాగునీటి సౌకర్యాలు కల్పించాలని రైతులు కోరుతున్నారు. ఈ క్రమంలో చిగతుర్పి గ్రామంలో మల్లేష్ అనే రైతు సాగు చేసిన వక్క చెట్లు బోరులోనీరు అడుగంటిపోవడంతో వక్కచెట్లు పూర్తిగా ఎండిపోయాయి. దీంతో ఎండుతున్న వక్కచెట్లనుచూస్తూ రైతుపడుతున్నఆవేదన వర్ణనాతీతం.

# ఈ పంచాయతీని పట్టించుకోండయ్యా..!

## ః పంచాయతీ మేజర్..నిర్లక్ష్యం హైపర్..! - 7 గ్రామాల్లోని 24 వేల జనాభాకు కార్యదర్శి కరవు

యాడికి(తాడిపత్రి), మే 28, ప్రభాతవార్తః
ప్రభుత్వ సేవలు చేరువ చేయ డంలో గ్రామీణ ప్రజలకు జవాబు దారీగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శు లను నియమి ంచింది. కానీ యాడికి మండలంలోని యాడికి మేజర్ పంచా యతీకి శాశ్వత ప్రాతిప దికన కార్యనిర్వహాక అధికారి లేక అటు ప్రజలు..ఇటు సిబ్బంది సతమత మవుతున్నారు. ఈవోను నియమించడంలో నిర్లక్ష్యం, సేవల్లో జాప్యం మండలంలో తీవ్ర చర్చనీయాంశాలుగా మారాయి. యాడికి మేజర్ పంచా యతీ పరిధిలో మండల కేంద్రమైన యాడికితో పాటు మరో 6 గ్రామా లు ఉన్నాయి. ప్రస్తుతం ఈ పంచాయతీ పరిధిలో 24 వేల మంది జనాభా ఉంటారని అంచనా. యాడికి పంచాయతీ పాలనను పూర్తిగా ప్రక్షాళన చేయా ల్సి న అవసరం ఎంతైనా ఉందని గ్రామస్థులు ముక్త కంఠంతో చెబుతున్నారు. కింది స్థాయి నుంచి పంచాయతీ ఈవో వరకు ప్రజ లకు అందుబాటులో ఉండటం లేదనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతున్న నేపథ్యంలో పంచాయ తీకి రెగ్యులర్ ఈవోను నియమిం చాల్సి న అవసరం ఎంతైనా ఉంది. అప్ప టికే రాయలచెరువు పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న అరుణ్ కుమార్‌ను యాడికి ఇన్‌ఛార్జి ఈవోగా నియమించారు. ఆ లెక్కన ఆయన 10 గ్రామాల్లోని ప్రజలకు జవాబుదారిగా మారాల్సి వచ్చింది. దీంతో ప్రజా సమ స్యల పరిష్కారం తీవ్ర జాప్యంగా మారింది. ఎక్కడ అక్రమ కట్టడాలు, ఎక్కడ అనుమతి లేని నిర్మాణాలు చోటు చేసుకుంటున్నాయో అనే అంశా లపై పర్యవేక్షణ పూర్తి గా పడకేసింది. పంచాయతీ నిధుల వినియోగంపై కూడా నీలినీడలు కమ్ము కున్నాయి. కార్యదర్శి కొరతతో సిబ్బందిలోనూ బాధ్యతారా హిత్యం పెరిగిం దని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. 6,500 లకు పైగా నివాసాలున్న ఈ మేజర్ పంచాయతీపై నిర్లక్ష్యం కూడా అధిక (హైపర్) స్థాయిలో ఉం దనే విమర్శలు వినిపిస్తు న్నాయి. ప్రత్యేకాధికారుల పాలన వచ్చినా.. వారు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని, దీంతో ప్రజలు తమ సమస్యలను ఎవరితో చెప్పుకోవాలో దిక్కుతోచని స్థితిలో పడిపోయారని సిబ్బంది చెబుతున్నారు. ఇక ఈ పంచాయతీ పరిధిలోని సచివాలయాల్లో సిబ్బంది సర్వేలను సాకుగా చూపి కార్యాలయాలకు రావడమే గగనమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అధికా రుల తీరు మారాలని, మేజర్ పంచాయతీ అయిన యాడికికి రెగ్యులర్ ఈవోను నియమించాల్సి న అవసరం ఎంతైనా ఉందని స్థానికులు చెబుతున్నారు.


గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి గది.. ఇక్కడ నిర్లక్ష్యం ప్రత్యేకం


గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి గది.. ఇక్కడ సేవలు గగనం


గ్రామ పంచాయతీ ఈవో గదికి తాళం ..దర్శన వేళలు ఏవో..!

# సంక్షేమ పథకాల సృష్టి కర్త అన్న ఎన్టీఆర్..

## - 103 జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, మే 28 ప్రభాతవార్త
సంక్షేమ పథకాల సృష్టి కర్త స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 103 జయంతి సందర్భంగా గురువారం స్థానిక ము న్సి పల్ కార్యాలయం ఎదుట ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి కార్యకర్తలు, నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కందికుంట వెంకట ప్రసా ద్ మా ట్లాడుతూ.. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అంటూ ప్రతి పేద వాడికి కూడు, గూడు, గుడ్డ అందించాలన్న ఉద్దేశ్యంతో తెలు గు దేశం పార్టీ స్థాపించి 9 నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చి ఢిల్లీ నడిబొడ్డున తెలుగువారి ఖ్యాతిని వినిపించేలా చేసిన ఎన్టీఆర్ జీవితం అందరికీ ఆదర్శమన్నారు. రెండు రూపాయల కిలో బియ్యంతోపాటు మహి ళలకు రాజకీయాల్లో 33 శాతం రిజర్వేషన్లు, కరువు సీమలో హంద్రీనీ వాకు శ్రీకారం వంటి ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు అన్న నందమూరి తారక రామారవు అన్నారు.

**వర్చువల్ మహానాడులో రెండవరోజు పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట :** .తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు రెండవ రోజు గురువారం కదిరిలో ఘనంగా కార్యకర్తలు, నాయకులు మహానాడులో పాల్గొన్నారు. ముందుగా పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నంద మూరి తారక రామారావు 103 జయంతి వేడుకల సందర్భంగా కార్యకర్తల నడుమ భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం పట్టణంలోని కోనేరు సమీపం లోని ఫంక్షన్‌హాల్ క్లస్టర్-5, రూరల్ మండలం లోని ఇంపీరియల్ గార్డెన్‌లో క్లస్టర్-3లో జరిగిన మహా నాడు కార్యక్రమం వర్చువల్ విధానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, పార్టీ పరిశీలకులు శ్రీకాళహస్తి, మార్కె ట్‌యార్డు చైర్మన్ చెంచెనాయుడులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. తెలుగు దేశం పార్టీకి మహానాడు ఒక పం డుగ వంటిదని ప్రతి కార్యకర్తకు ఉత్సా హాన్ని నింపే మహోత్స వం అన్నారు. మహానాడులో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం భవిష్యత్తులో చేపట్ట వలసిన కార్యచరణపై జాతీయ నాయకులు ప్రసంగిం చారన్నారు. వర్చువల్ విధానంలో మహానాడు నిర్వ హించడం హర్షించ దగ్గ విషయమన్నారు. జాతీయ నాయకులు ప్రసంగాలను భారీ ఎల్‌ఈడి స్క్రీన్‌లలో కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్ర మంలో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


మున్సిపల్ కార్యాలయం ఎదుట ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కందికుంట


వర్చువల్ విధానంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట

# మహిళలకు 33శాతం టికెట్లు కేటాయిస్తామని ప్రకటించడం హర్షణీయం

## - ఎంఎస్‌ఎంఈల ద్వారా ప్రతి కుటుంబాన్ని పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్నారు
## - ఉరవకొండ, విడపనకల్లు మినీ మహానాడులో ఎంపీ అంబికా లక్ష్మినారాయణ
## - రెండవ రోజు అట్టహాసంగా పసుపు పండుగ డిజిటల్ మినీ మహానాడు


దేవాంగ కళ్యాణ మండపంలో జరిగిన డిజిటల్ మినీ మహా నాడులో ఎన్టీఆర్ చిత్రపట ఒవద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ అంబికా లక్ష్మినారాయణ


ఎంపీ అంబికా లక్ష్మినారా యణను సన్మానించిన దృశ్యం


ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు


తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో జరిగిన డిజిటల్ మినీ మహానాడులో ఎన్టీఆర్ చిత్రపట ఒవద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ఉరవకొండ, మే 28 ప్రభాతవార్త
2029 ఎన్నికల నుంచే తెలుగుదేశం పార్టీ తరపున మహిళలకు 33శాతం టికెట్లు కేటాయిస్తామని పార్టీ కార్యనిర్వా హక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ మహానాడులో ప్రకటించడం హర్షణీయమని అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మినారాయణ అన్నారు. ఉరవకొండ పట్టణంలోని క్లస్టర్-5 పరిధిలో క్లస్టర్ కో ఆర్డినేటర్ నెట్టం రాంబాబు ఆధ్వర్యంలో దేవాంగ కళ్యాణ మండపంలో, విడపనకల్లు మండలం క్లస్టర్-2, గడేకల్లులో గురువారం రెండవ రోజు జరిగిన డిజిటల్ మినీ మహానాడులో ఎంపీ పాల్గొన్నారు. తొలుత పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి సంద ర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఎంపీ అం బికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఎంఎస్‌ఎంఈల ద్వారా ప్రతి కుటుంబాన్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నా రన్నారు. ఉరవకొండ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. తాగునీటి సమస్య గురించి తనకు తెలియజే యగానే ఉరవకొండ నియోజకవర్గానికి 60 లక్షల రూపా యలు నిధులు కేటాయించేలా చర్యలు తీసుకున్నామన్నారు. పెన్నహో బిళంలోని లక్ష్మినరసింహస్వామి ఆలయానికి వాటర్ ప్లాంటును మంజూరు చేస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీ అంబికా లక్ష్మినారాయణను శాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ నరిశేటి విజయ భాస్కర్, పెన్నహోబిళం లక్ష్మినరసిం హస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద, ప్రభుత్వా సుపత్రి అభివృద్ధి సొసైటీ వైస్ ఛైరె మ్న్ యేళ్ల తిమ్మప్ప, నాయకులు కె.జె.కుళ్లాయప్ప, మాదినేని రామాంజినే యులు, మోపిడి గోవిందు, దేవినేని పురుషోత్తం, యర్రగుంట్ల వెంకటేష్, బోదపాటి గోవిందప్ప, కట్టుబడి ఖలంధర్, పి.రాజేష్, శంకర సుదర్శన్, ఈడిగ వేణుగౌడ్, బోయ సుంకన్న, మరుట్ల ప్రభాకర్, బి.గోపా ల్, ఎం.రామాంజినేయులు, పల్లా హరి, ఎం.వర ప్రసాద్, వెలిగొండ గురురాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇదే స్ఫూర్తితో కార్యకర్తలు ముందుకు వెళ్లాలి - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుత్తి, మే 28 ప్రభాతవార్త
రాష్ట్రవ్యాప్తంగా క్లస్టర్ల పరిధిలో టిడిపి పార్టీ మహానాడు వర్చు వల్ విధానంలో నిర్వహించినప్పటికీ కార్యకర్తలు ఉత్సా హంతో పాల్గొన్నారని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్ప శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు తదితరులు పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో కార్యకర్తలు ముందుకు వెళ్లాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మనవిజయం సాధించాలన్నారు.
తొండపాడులోని కళ్యాణ మండపంలో, స్థానిక వసుధా ఫంక్షన్ హాల్, పార్టీ కార్యాలయంలో క్లస్టర్ల వారీగా మహానాడును నిర్వహిం చారు. గురువారం జరిగిన కార్యక్రమంలో పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు చిత్రపటాలకు పూలమాలలు వేసి 103వ జయంతి వేడు కలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సీనియర్ పార్టీ కార్యకర్తలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాన్ని జయప్రదం చేసిన కార్యకర్త లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి టిడిపి ఇన్ చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కల చెరువు ప్రతాప్, పార్టీ కన్వీనర్ ఎంకే చౌదరి, మండల కన్వీనర్ లక్ష్మి రంగయ్య, కార్యదర్శులు సాంబ శివయాదవ్, మారుతి ప్ర సాద్, నాయకులు దిల్‌కా శీనా, చికెన్ శీనా, రమేష్, భాస్క రస్వా మి, శ్రీకాంత్‌చౌదరి, లాయర్ సోము, వేణు, రమేష్, రామకృ ష్ణ, పవన్‌యాదవ్, హెచ్‌ఎం రసూల్, తదితరులు పాల్గొన్నారు.


మహానాడుకు ఎమ్మెల్యే తదితరులు హాజరైన దృశ్యం

# జిల్లాలో ఘనంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత జన్మదిన వేడుకలు

## - రాప్తాడు, ధర్మవరం, అనంతపురంతో పాటు పలు ప్రాంతాల్లో వేడుకలు - తన భర్త రవి ఘాట్ వద్ద నివాళులు అభిమానులతో భోజనం చేసిన సునీత - ఓటమి ఎరుగని నాయకురాలు పరిటాల సునీత అన్న టీడీపీ నాయకులు

రామగిరి, మే 28 ప్రభాతవార్త
రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత జన్మదిన వేడుకలు అనంతపురం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే సునీత జన్మదినం సందర్భంగా తన స్వగ్రామం వెంకటాపురంలో ఉదయం తమ ఇంటి దైవం ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తన భర్త పరిటాల రవీంద్ర ఘాట్ వద్ద నివాళు లర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులు ఎమ్మెల్యే సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామగిరి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో కీర్తిశేషులు నందమూరి తారక రామారావు గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి మరియు కీర్తిశేషులు పరిటాల రవీంద్ర గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించి కేక్‌లు కట్ చేయడం జరిగింది.
అనంతరం ఆమె మహానాడు కార్యక్ర మాల్లో పాల్గొనగా నాయకులు ప్రతి చోట ఆమె జన్మదిన వేడుకలు నిర్వహిం చారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఇటు ధర్మవరం నియో జకవర్గంలో కూడా టీడీపీ నాయకులు, ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆధ్వ ర్యంలో సునీత జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఇటు అనంతపురం నగరంలో కూడా పలు చోట్ల నాయకులు ఎమ్మెల్యే సునీత జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. భర్త హత్య తరువాత ఎంతో మంది నమ్ముకున్న వారి కోసం ఆమె రాజకీయాల్లోకి వచ్చి అండగా నిలబడ్డారని టీడీపీ నాయకులు, పరిటాల అభిమానులు అన్నారు. ఆ రోజు ఆమె చూపిన తెగువ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తుం దన్నారు. ఓటమి అనేది ఎరుగకుండా 4సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నాయకు రాలు సునీత అన్నారు. ఆమె తెగువ, ప్రేమ మరెవరికీ ఉండవని కొనియాడారు.


ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం


పరిటాల సునీతకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

# మహానాడు వేదికగా మాటిస్తున్నా.. ఏ కార్యకర్తకు కష్టం రానివ్వను

## - నాలుగు సార్లు గెలిపించారు.. మీ రుణం తీర్చుకోలేనిది - 2వ రోజు మహానాడులో ఎమ్మెల్యే పరిటాల సునీత ఉద్వేగం - నియోజకవర్గంలో 2రోజుల పాటు ఘనంగా సాగిన మహానాడు - ఎన్టీఆర్, చంద్రబాబులను ఎప్పటికీ మరువలేమన్న సునీత - పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజల కోసం పని చేద్దామని పిలుపు
## - 5వ స్థానంలో రాప్తాడు, 7వ స్థానంలో 10వ క్లస్టర్ రామగిరి



భారీ కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న టిడిపి నేతలు

రాప్తాడు, మే 28 ప్రభాతవార్త
మహానాడు వేదికగా మాటి స్తు_న్నాను.. మమ్మల్ని నమ్ముకున్న ఏ కార్య కర్తకు కష్టం రానివ్వమని రాప్తా డు ఎమ్మెల్యే పరిటాల సునీత అ న్నారు. రాప్తాడు నియోజకవర్గ వ్యా ప్తంగా 2వ రోజు మహానాడు కార్యక్ర మం దిగ్విజయంగా సాగింది. రాష్ట్ర స్థాయిలో 5వ స్థానంలో రాప్తాడు నియోజ కవర్గం, 7వ స్థానంలో 10వ క్లస్టర్ రామగిరి నిలిచాయి. 12 క్లస్టర్ల పరిధిలో వేలాది మంది హాజరై కార్య క్రమాన్ని విజయవంతం చేసి ఈ స్థాయిలో ఆదరించిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు మహిళలకు యువతకు పరిటాల సునీత కృతజ్ఞతలు తెలియజేశారు. మహా నాడు మధ్యాహ్నం భోజ న విరామ సమయంలో నియోజకవర్గ నాయకులకు పిఆర్ కన్వెన్షన్ సెంటర్ నందు భోజన వసతి ఏర్పాటుచేసి వారితో కలసి భోంచేసి అందరితోనూ ఫోటోలు దిగారు. ఎమ్మెల్యే పరిటాల సునీత రామగి రిలోని 10వ క్లస్టర్, రాప్తాడు మండలం బండమీదపల్లిలోని 7వ క్లస్టర్, రాప్తాడు టీడీపీ కార్యాలయంలోని 6వ క్లస్టర్, అనంతపురం రూరల్ పరిధిలోని వీరనాగమ్మ దేవస్థానం కల్యాణమండపంలో 5వ క్లస్టర్ మహానాడు కార్యక్ర మాల్లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ పరిశీలకురాలు పద్మలతా రెడ్డి కూడా పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ జయంతి వేడుకలను అన్ని క్లస్టర్ల పరిధిలో నిర్వహించారు. ఎమ్మెల్యే సునీత కేక్ కట్ చేసి నాయకులకు అందజేశారు. జోహార్ ఎన్టీఆర్ అన్న నినాదాలతో క్లస్టర్లన్నీ మారుమ్రోగాయి. కేంద్ర పార్టీ కార్యాలయంలో జరిగిన మహా నాడును ఆమె నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత ఉద్వేగభ రితంగా ప్రసంగించారు. ప్రతి మహానాడుకు తాను రాష్ట్ర స్థాయిలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటానని.. ఇప్పుడు తొలిసారి మన ప్రాంతంలో మన మన షుల మధ్య జరుపుకునే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉంద న్నారు. మహానాడు అంటేనే ప్రతి కార్యకర్తకు పండుగ లాంటిదని.. ఆ పండుగను అందరితో కలసి జరుపుకుంటున్నామన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మహానాడు నిర్వహించుకున్నప్పుడు ఆయన మా కుటుంబానికి అండగా నిలిచిన రోజులు గుర్తుకొస్తాయన్నారు. ఆరోజు ధర్మవరంతో పాటు పెనుకొండ ప్రాం తాల్లో అరాచకం రాజ్యమేలు తున్న సమయంలో పరిటాల రవిని రాజకీ యాల్లోకి తీసుకొచ్చిన నాయకు డు ఎన్టీఆర్ అన్నారు. సొంత కొడుకు లా చూసుకుంటా రవిని ఎమ్మెల్యేగా చేయ డమే కాకుండా కార్మికశాఖ మంత్రిగా అవకాశం కల్పించారన్నారు. రవి మరణం తర్వాత దిక్కుతోచని స్థితిలో ఉన్న తనని వెన్నుతట్టి నేనున్నానని రాజకీయాల్లో ప్రోత్స హించింది చంద్రబాబు అన్నారు. మంత్రిగా కూడా ఆయన అవకాశం కల్పించారన్నారు. అందుకే మేము ఎన్టీఆర్, చంద్రబాబు లను ఎప్పటికీ మరువలేమన్నారు. కష్ట కాలంలో నా వెంట ప్రాణాలను సైతం లెక్క చేయకుండా కార్యకర్తలు, అభిమానులు నిలబడ్డారన్నారు. నాలు గు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించింది కూడా వారేనన్నా రు. వారి రుణం ఎప్ప టికీ తీర్చు కోలేనిదని.. వారికి ఏ కష్టం వచ్చినా పరిటాల కుటుంబం అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే వైసీపీ అనే పార్టీ జనంలో లేకుండా పోయిం దన్నారు. రానున్న రోజుల్లో టీడీపీని మరింత బలోపేతం చేస్తూ.. ప్రజల కోసం పని చేద్దామని శ్రేణులకు పిలుపునిచ్చారు.

# రెండో రోజు అర్బన్ లో ఉత్సాహంగా సాగిన మహానాడు

అనంతపురం క్రైమ్ మే 28 ప్రభాతవార్త
టిడీపీ నిర్వహించిన 44వ మహానాడు ఒక సంచలనమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. 2వ రోజు అర్బన్ నియోజకవర్గంలో ఉత్సాహ ంగా సాగింది. 12క్లస్టర్ పరిధిలో శ్రేణులు భారీగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి 1, 6, 7, 8, 9,10, 11, 12 క్లస్టర్లలో జరిగిన మహానాడులో స్వయంగా పాల్గొన్నారు. అన్ని చోట్ల ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. కేక్ కట్ చేసి వేడుకలు చేసుకున్నారు. ప్రతి చోట ఎన్టీఆర్ ను కీర్తిస్తూ సాగే పాటలు మారుమ్రోగాయి. మహానాడు సందర్భంగా ఎమెల్యే దగ్గుపాటి పార్టీ శ్రేణులకు రానున్న ఏడాదిలో చేపట్టబోయే కార్యక్రమాల గురించి దిశానిర్దేశ్యం చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని డివిజన్లు, పంచాయతీల్లో గెలిచి చూపిద్దామన్నారు. ప్రధాని మంత్రి మోదీ పిలుపు మేరకు వర్చువల్ విధానం లో మహా నాడు నిర్వహించాలన్నప్పుడు ఇది సాధ్యమవుతుందా అని చాలా మంది ఆలోచించారన్నారు. కానీ అసాధ్యాన్ని సుసాధ్యం చేయగల నాయకు డు అధినేత చంద్రబాబు అని అన్నారు. రెండు రోజుల్లో ఏకంగా 16లక్షల మం దికి పైగా రికార్డ్ సృష్టిం చారన్నారు. ఇది ఒక చరిత్రగా నిలిచి పోతుం దన్నా రు. అనంతపురం అర్బన్ నియోజ కవర్గంలో కూడా రెండు రోజుల పాటు కార్యకర్తలంతా ఎంతో ఉత్సా హంగా పాల్గొన్నారన్నారు. పార్టీ లో ఎప్పట ికప్పుడు తీసుకొచ్చే సంస్కరణలను మనం ఆచారించాలన్నారు. దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.


ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ ఆధ్వర్యంలో మహానాడు దృశ్యం

# మహానాడులో సత్తా చాటిన తల్లీ, కొడుకులు

## - రాయలసీమలో టాప్ ప్లేస్ లో రాప్తాడు - రాష్ట్రంలో రాప్తాడుకు 5వ స్థానం, ధర్మవరంకు 8వ స్థానం
## - సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీరామ్, సిద్ధార్థ

అనంతపురం, మే 28 ప్రభాతవార్త బ్యూరో
తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వర్చువల్ మహానాడులో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సత్తా చాటారు. ప్రతి క్లస్టర్ పరిధిలో వేలాది మంది కార్యకర్తలు మహానాడుకు హాజరు కావడంతో రాయలసీమలోనే రాప్తాడు, ధర్మవరం నియోజవర్గాలు టాప్ ప్లేస్ లో నిలిచాయి. రెండు రోజుల్లో కలిపి వేల మంది కార్యకర్తలు రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలనుంచి మహానాడులో పాల్గొన్నారు. దీంతో రాప్తాడుకు రాష్ట్రంలో 5వ స్థానం దక్కింది. రాయలసీమలో టాప్ ప్లేస్‌లో నిలిచింది. రాష్ట్రంలోని 18వందలకు పైగా ఉన్న క్లస్టర్లలో రామగిరి 10వ క్లస్టర్ 7వ స్థానం దక్కించుకోవడం విశేషం. ఇక ధర్మవరం నియోజకవర్గం నుంచి కూడా దాదాపు అదే స్థాయిలో కార్యకర్తలు హాజరయ్యారు. రెండు రోజుల్లో వేల మంది హాజరుతో 8వ స్థానంలో నిలిచారు. కేంద్ర పార్టీ కార్యాలయంలో జరిగిన మహానాడు వేదికగా ఈవివరాలను మంత్రి పయ్యావుల కేశవ్ చదివి వినిపించారు. ఇలా రెండు నియోజకవర్గాలు అగ్ర స్థానంలో నిలవడంపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ హర్షం వ్యక్తం చేశారు. దాదాపు పది రోజుల నుంచి మహానాడుకు సంబంధించిన ఏర్పాట్లు చేశామని, ప్రతి కార్యకర్త, నాయకుని కష్టం ఇందులో ఉంది న్నారు. భవిష్యత్ లో కూడా పార్టీ ఏ కార్యక్రమం చేపట్టినా ఇంత కంటే రెట్టింపు స్థాయిలో మా ప్రతినిథ్యం ఉంటుందని వారు స్పష్టం చేశారు. మహానాడు కార్యక్రమం ముగిసిన అనంతరం అనంతపు రం నివాసానికి చేరుకున్న పరిటాల సునీతకు పరిటాల శ్రీరామ్ ఆయన సతీమణి జ్ఞాన, పరిటాల సిద్ధార్థ, చిన్నారులు జూనియర్ పరిటాల రవీంద్ర, అమైరా రవీంద్ర, ఇతర కుటుంబ సభ్యు లు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు.


ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్

# కందుకూరులో దానిమ్మ రైతుల కన్నీళ్లు

**( మొదటి పేజీ తరువాయి )** పంట పీకడానికి సిద్ధంగా ఉండేది. ప్రస్తుతం టన్ను దానిమ్మ లక్ష 15 వేల నుంచి లక్ష యాభై వేల వరకు నడుస్తోంది. ఈ పరిస్థితుల్లో పంట దిగుబడి సిద్ధంగా ఉన్న సమయంలో ఎక్కువ ఆదాయం వస్తుందని సంబంధిత రైతులు ఆశించారు. అయితే బాగా మండుటెండలు కాసిన సమయంలో అకాల వర్షం రావడంతో దానిమ్మ పంట బాగా నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఈ రైతులే కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లాలో రైతులకు సంబంధించి పంట కూడా ఓ మోస్తరు దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయంలో సమాధి అధికారులు సరిగా స్పందించడం లేదని విమర్శలు ఉన్నాయి. రైతులకు సూచనలు ఇచ్చేందుకు కూడా పంట పొలాలకు రావడంలేదని, కనీసం నష్టం జరిగిన పంటలను కూడా పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదించడం లేదని ఆరోపణలు ఉన్నాయి.
అకాల వర్షం, తెగుళ్ల వల్ల ఆకాశాన్ని , భూమిని నమ్ముకుని, లక్షల రూపాయలు అప్పులు తెచ్చి ఉద్యానవన పంటలు వేసిన యువ రైతులకు కన్నీళ్లే మిగులుతున్నాయి. అనంతపురం రూరల్ మండలం, కందుకూరు గ్రామంలో తెగుళ్లు, వాతావరణ మార్పుల వల్ల దానిమ్మ తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. దానిమ్మ వంటి వాణిజ్య పంటలకు పెట్టుబడి ఎకరాకు లక్షల్లో ఖర్చవుతుంది. ఈ సీజన్‌లో ఎండ తీవ్రత, అకాల వర్షాల వల్ల తోటలకు వింత వైరస్‌లు, తెగుళ్ల సోకి లక్షలాది రూపాయలు పంట నష్టం జరిగిన వారిని ఆదుకోవడానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల దానిమ్మ పంటకు ఏ మందులు కొట్టాలో తెలియని స్థితిలో రైతులు రూ.2 కోట్ల మేర పంటను నష్టపోయి, ఆ పంటను చెరువులో పారబోసే దుస్థితి వచ్చింది. అధికారులు క్షేత్రస్థాయికి వచ్చి రైతుల కష్టాలను ఏమాత్రం పట్టించుకోకపోవడం శోచనీయం. ప్రస్తుతం మార్కెట్లో దానిమ్మ టన్ను రెండు లక్షల రూపాయలు ఉన్న సమయంలో పంట అంతా నేలపాలు కావడంవల్ల ఆర్థికంగా చిదిగి పోవడం జరిగింది. అనంతపురం జిల్లాలో దాదాపు 22 నుంచి 28 వేల ఎకరాల్లో రైతులు దానిమ్మ పంటను సాగు చేస్తున్నారు. దానిమ్మ పంటకు ఎక్కువ పెట్టుబడి అని తెలిసినప్పటికీ ధర ఉంటే మంచి డబ్బులు తీయవచ్చు అని దానిమ్మ వంట సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. గతంలో బొమ్మనహాలు , కనేకల్ మండలాల్లో జిల్లాలో రికార్డు స్థాయిలో దానిమ్మ పంట సాగు చేసేవారు.. వివిధ తెగుళ్ళ, వైరస్ ఎక్కువ కావడంతో ఆ రెండు మండలాల్లో దాని మన రైతులకు పూర్తిగా తగ్గించి వేశారు. అయితే జిల్లాలో మిగతా మండలాల్లో ఈ పంట సాగు క్రమంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో అనంతపురం రూరల్ మండలం కందుకూరు లాంటి కొన్ని గ్రామాల్లో అకాల వర్షాలు, వైరస్ వల్ల ఇటీవల పంట దెబ్బ తినడంతో నష్టపరిహారం కోసం రైతులు ప్రభుత్వం వైపు చూస్తున్నారు.

**కందుకూరు రైతులు కనిపించరా? రైతు సంఘం నేత మల్లికార్జున ఆవేదన :**
వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తామని చెబుతున్న ప్రభుత్వానికి కందుకూరు రైతుల కన్నీళ్లు కనిపించక పోవడం విచారకరం అని సిపిఐ అనుబంధంగా ఉన్న రైతు సంఘం జిల్లా నేత మల్లికార్జున ఆవేదన వ్యక్తం చేశారు..ఈ నష్టానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి.అప్పుల ఊబిలో కూరుకుపోయన దానిమ్మ యువ రైతులను ఆదుకోవడ ంలో ప్రభుత్వం తాత్సార వైఖరి అవలంభించడం తగదు అని, నష్టపోయిన రైతులకు పరిహారం అందించా లని, ఉద్యానవన శాఖ అధికారులు నష్టపోయిన పండ్ల తోటలను పరిశీలించి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని మల్లికార్జున డిమాండ్ చేశారు.


చిరుతల మల్లికార్జున

**ఎకరాకు ఐదు లక్షలు నష్టపరిహారం ఇవ్వండి చంద్రశేఖర్ రెడ్డి :**
అకాల వర్షాలతో దానిమ్మ పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఎం అనుబంధంగా ఉన్న రైతు సంఘం నేత చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రత్యేక అధికారుల బృందాన్ని పంపి దానిమ్మ పంట నష్టాన్ని అంచనా వేయించాలని,పంట నష్టపోయిన ప్రతి రైతుకు రైతులకు ఇన్సూరెన్స్, ఇతర ప్రభుత్వ సాయం సకాలంలో అందించి ఆదుకునేందుకు తగు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.


చంద్రశేఖర్ రెడ్డి

**రైతులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలిఉద్యానవన శాఖ :** అనంతపురం జిల్లాలో ఎందరో రైతులు దానిమ్మ పంటలు సాగు చేసి లక్షలాది రూపాయల ఆదాయాన్ని ఆర్జిస్తున్నారని, రైతులు జాగ్రత్తలు తీసుకుంటే నష్టం రాదని ఓ ఉద్యానవన శాఖ అధికారి ప్రభాతవార్తతో అన్నారు. వైరస్ సోకినప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటే దానిమ్మలో మంచి దిగుబడి సాధించవచ్చు అని, దానిమ్మ పంట నష్టం గురించి తెలుసుకుంటావన్నారు.